www.prajasakti.com

ప్రజాశక్తి

గురువారం 7 డిసెంబర్ 2023 5

డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ




నేడు ఏడిదలో నేత్ర చికిత్స కేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి-మండపేట

ఏడిద గ్రామంలో ఎల్‌వి.ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ ప్రాథమిక కంటి చికిత్సా కేంద్రాన్ని గురువారం ప్రారంభిస్తుందని సర్పంచ్ బూరిగ ఆశీర్వాదం అన్నారు. ఆయన బుధవారం విలేకరులతో పారిశ్రామికవేత్త నామాల పురుషోత్తమరావు, స్టాండర్డ్ చార్టర్డ్ బ్యాంక్ వారి సహకారంతో నామాల వీర్రాజు సీతారత్నంల జ్ఞాపకార్థం దీన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కేంద్రంలో సోమవారం నుంచి శనివారం వరకూ ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు సేవలు అందిస్తారన్నారు. ఈ కేంద్రంలో నేత్ర పరీక్షలు ఉచితంగా నిర్వహిస్తారని టెలి-ఐ వైద్యం ద్వార నిపుణుల సంప్రదింపులు ఉంటాయన్నారు.సరసమైన ధరలలో నాణ్యమైన కళ్లద్దాలు అందజేస్తారని తెలిపారు. శస్త్ర చికిత్స అవసరమైన వారికి కపిలేశ్వరపురంలో ఉన్న జి.సత్యనారాయణ మూర్తి సెకండరీ సెంటర్‌లో నిర్వహిస్తారన్నారు.

నష్టం మిగిల్చిన మిచౌంగ్



మండపేట మండలంలో నేలకొరిగిన విద్యుత్ స్తంభం

- దెబ్బతిన్న పంటలు, నేలకూలిన విద్యుత్ స్తంభాలు
- పలుచోట్ల ధ్వంసమైన రహదారులు
- నీట మునిగిన వరిచేలను పరిశీలించిన అధికారులు, ప్రజాప్రతినిధులు

మిచౌంగ్ తుపాను ధాటికి జిల్లాకు తీవ్ర నష్టం వాటిల్లింది. వేలాది ఎకరాల్లో పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. రైతులు ఆరబెట్టుకున్న ధాన్యం నీట మునిగింది. విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగింది. పలుచోట్ల రహదారులు దెబ్బతిన్నాయి. రహదారుల్లో పలుచోట్ల వృక్షాలు నేలకూలాయి. దీంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగింది. దెబ్బతిన్న పంటలను బుధవారం అధికారులు, ప్రజాప్రతినిధులు పరిశీలించారు.

ప్రజాశక్తి-యంత్రాంగం

అమలాపురం : పట్టణం పరిధిలో 30 వార్డులలో ఉన్న ముంపు ప్రాంతాలను బుధవారం అమలాపురం మున్సిపల్ ఛైర్‌పర్సన్ రెడ్డి సత్య నాగేంద్ర మణి సత్యనారాయణ, మున్సిపల్ కమిషనర్ అయ్యప్ప నాయుడు పర్యవేక్షించారు. జిల్లా కలెక్టరు ఆదేశాలను అనుసరించి ముంపు ప్రాంతాలలోని బాధితులకు తాగునీరు, భోజన వసతి సౌకర్యాలు కల్పించారు. కార్యక్రమంలో డిఇ సిహెచ్.నాగసతీష్, ఎఇ వెంకటేష్, ఎఇ భాస్కర్ శానిటరీ సెక్రటరీలు, శానిటరీ మేస్త్రిలకు ముంపు ప్రాంతాల్లో తక్షణం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. తుపాను ప్రభావంతో కురిసిన భారీ వర్షానికి అమలాపురంలోని వీధులన్నీ జలమయమయ్యాయి. అమలాపురం బస్టాండ్ వర్షం నీటితో పూర్తిగా నీట మునిగింది. ఆర్‌టిసి గ్యారేజ్ పూర్తిగా నీట ములగంతో ఉద్యోగులు ప్రయాణికులు అనేక ఇబ్బందులు పడ్డారు కొన్నిచోట్ల రోడ్లు చెరువులను తలపిస్తున్నాయి.డ్రైనేజీ వ్యవస్థ సరిలేక నీరు బయటకు వెళ్ళకపోవడంతో రోడ్లపై నీరు చేరి నిలిచిపోయి రోడ్లు మునిగిపోతున్నాయి.

విరిగిన విద్యుత్ స్తంభాలు

మండపేట తుపాను కారణంగా కురిసిన వర్షాలతో మండపేట పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో జనజీవనం స్తంభించింది. మంగళవారం రాత్రి వీచిన ఈదురుగాలులకు, భారీ వర్షానికి మండపేట సబ్ డివిజన్ పరిధిలో సుమారుగా 18 విద్యుత్ స్తంభాలు విరిగిపోయాయి. దీంతో సరఫరాకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. మండపేట నుంచి ఏడిద రోడ్డులో సమీపంలో సుమారుగా భారీ చెట్టు విరిగిపోవడంతో ట్రాఫిక్ తీవ్ర అంతరం ఏర్పడింది.

దెబ్బతిన్న తోటలు, పాదులు

కొత్తపేట తుపాను ప్రభావంతో కొత్తపేట మండలంలో లంక గ్రామాల్లో అరటి తోటలు, కూరపాదులు, దుంప తోటలు దెబ్బతిన్నాయి. వరి రైతులు కల్లాలులో సైతం ధాన్యం తడిసి ముద్దయింది. ఎకరాకు ప్రతి రైతు రూ.30 వేల నుంచి 40 వేల వరకు నష్టపోయారని, ప్రభుత్వం స్పందించి వెంటనే రైతులను ఆదుకోవాలని టిడిపి నాయకులు రైతు సంఘం తరపున కోరారు. భారీ వర్షాలకు పలివెల మీడియం డ్రైన్ (గోరింకల డ్రైన్) వరదనీటి తీవ్రతకు ఉప్పొంగడం వలన ముంపునకు గురైన రావులపాలెం మండలం లక్ష్మీపోలవరం, కొత్తపేట మండలం పలివెల గ్రామ శివారు పూజారిపాలెం గ్రామాల కుటుంబాలను చిర్ల పరామర్శించారు. తుపాను హెచ్చరికలు ముందస్తుగా వున్నా రైతులను ఆదుకోవడంలో జగన్ ప్రభుత్వం ఆదుకోవడంలో విఫలమైందని కొత్తపేట నియోజకవర్గ టిడిపి ఇంఛార్జ్ బండారు సత్యానందరావు అన్నారు. అవిడి గ్రామంలో తడిసిన ధాన్యం రాశులను పరిశీలించారు.

550 ఎకరాల్లో నీట మునిగిన వరి చేలు

రామచంద్రపురం : భారీ వర్షాలకు కె.గంగవరం మండలంలోని 550 ఎకరాలు వరిచేలు నీట మునిగిపోయాయని, మాసూలు చేసి నిలువ చేసుకున్న ధాన్యం 2,800 మెట్రిక్ టన్నులు ధాన్యం నీట మునిగి ఉన్నట్లు మండల వ్యవసాయ అధికారి బి.రవి తెలిపారు. పామర్రు హైస్కూల్ వద్ద, కూళ్ళ గ్రామంలోనూ రైతన్నలు నిలవ చేసుకున్న ధాన్యం ముంపున గురైంది. మండలంలో మరో 1150 ఎకరాలు వరి కోత కోయాల్సి ఉందన్నారు. రామచంద్రపురం మండలంలోని వెంకటాయపాలెం గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న పంట పొలాలు భారీ వర్షాలకు నీట మునిగిపోయాయి. అయితే నీరు బయటకు పోవడానికి ఇబ్బందికరంగా ఉన్నచోట్ల జెసిబి ఏర్పాటుచేసి వర్షం నీరు బయటకు పోయేందుకు చర్యలు చేపట్టారు. వెంకటయ్యపాలెం సర్పంచ్ యల్లమిల్లి సతీష్ కుమారి. తహశీల్దార్ ఎం వెంకటేశ్వరరావు తో కలిసి సర్పంచ్ నీట మునిగిన పంట పొలాలను బుధవారం పరిశీలించారు. డ్రైనేజ్ లో, ఎస్‌సి కాలనీలో ఇళ్లల్లోకి చేరిన వర్షం నీటిని బయటికి వెళ్లేలా పంచాయతీ వర్కర్స్ తో డ్రైన్ ఏర్పాటు చేయించారు

నష్టపోయిన ప్రతి రైతును ఆదుకుంటాం

ఆలమూరు : తుపాను వలన నష్టపోయిన ప్రతీ రైతును, ఇళ్ళు దెబ్బతిన్న ప్రతీ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకుంటుందని ఎంఎల్ఎ చిర్ల జగ్గిరెడ్డి అన్నారు. మండలంలోని పలు గ్రామాలలో ఎమ్మెల్యే చిర్ల పర్యటిస్తూ కురిసిన అధిక వర్షాల వలన నీటిలో మునిగిన వరి పొలాలను, ఇతర పంటలను బుధవారం పరిశీలించారు. తుపానుకు కారణంగా వచిన ఈదురుగాలులకు, భారీ వర్షాలకు మండలంలో ప్రత్యేకంగా చెప్పబడుతున్న ఇటుక బట్టి వ్యవస్థ కుదేలయ్యింది. దీంతో నిర్వాహకులకు భారీ ఎత్తున నష్ట వాటిల్లడంతో ఆవేదన చెందుతున్నారు. మండలంలోని వరి పంటలతో పాటు పూలు, పండ్ల తోటలు, ఉద్యాన, వాణిజ్య పంటలకు తీవ్ర నష్టం వాటిల్లింది.

మురుగునీరు మళ్లించేందుకు చర్యలు

అంబాజీపేట : తుపాను ప్రభావంతో కురిసిన భారీ వర్షాలకు గంగలకుర్రు లో నీట మునిగిన మెట్ల కాలనీ, సిద్ధార్థ నగర్, నెల్లివారిపేట కాలనీలలో మురుగునీరు ను సర్పంచ్ కాండ్రేగుల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో బుధవారం మళ్ళించే చర్యలు చేపట్టారు. ఎంపిటిసి సభ్యులు నెల్లి ఏడుకొండలు, వార్డు సభ్యులు నాగప్రసాద్, జొన్నాడ కుమారి, పంచాయతీ కార్యదర్శి ఎన్.సత్యవేణి లు పర్యటించి రోడ్లపై నిల్వ ఉన్న మురుగునీరు మళ్లించే చర్యలు కార్యక్రమం లో పాల్గొన్నారు. మిచౌంగ్ తుఫాను వల్ల నష్టపోయిన వారి రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని మాజీ ఎంపిపి డివివి.సత్యనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పుల్లేటికుర్రు మరియు తదితర గ్రామాల్లో నీట మునిగిన ప్రాంతాలు పరిశీలించారు. నీట మునిగిన వరి పొలాలలో తక్షణమే మురుగునీరు మళ్ళించే చర్యలు చేపట్టాలని జిల్లా వ్యవసాయాధికారి వి.బోసుబాబు అన్నారు. కె.పెదపూడి, ఇసుకపూడి,చిరుతపూడి మరియు మాచవరం ఆయా గ్రామాలలో సర్పంచ్ లు మరియు ఎంపిటిసి లు,సొసైటీ చైర్ పర్సన్ లు ఆధ్వర్యంలో జెసిబి ద్వారా వరి చేల నుండి మురుగునీరు మళ్ళించే చర్యలు బుధవారం చేపట్టారు.

వరి పొలాల పరిశీలన

ఉప్పలగుప్తం : తుపాను కారణంగా భారీ వర్షాలకు ఉప్పలగుప్తంలో నీట మునిగిన వరి చేలు, నారుమడులను బుధవారం ఏరువాక ప్రధాన శాస్త్రవేత్త బి.భవాని, జిల్లా వనరుల కేంద్రం ఎడిఎ ఎ.రాజశేఖర్, అమలాపురం ఎడిఎ ఎంఎ షంషీ, మండల వ్యవసాయ అధికారి జి.కుమార్ బాబు, తహశీల్దార్ జవ్వాది వెంకటేశ్వరి, జెడ్‌పిటిసి సభ్యుడు గెడ్డం సంపదరావు, సర్పంచ్ ల సమాఖ్య మండల అధ్యక్షుడు కడిమి చిన్నవరాజు పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడి పలు సూచనలు సలహాలు ఇచ్చారు. తుపాను వల్ల నష్టపోయిన రైతులను ప్రభుత్వం తక్షణం ఆదుకోవాలని జనసేన నాయకులు డిఎంఆర్ శేఖర్ డిమాండ్ చేశారు.

ఉప్పు ద్రావణం స్ప్రే చేయాలి

అమలాపురం రూరల్ :తడిసిన ధాన్యాన్ని, తడిచిన పనల మీద 5శాతం ఉప్పు ద్రావణం స్ప్రే చేసి మొలక శాతం, ధాన్యం రంగు మారకుండా నివారించవచ్చని జిల్లా వ్యవసాయ అధికారి వి.బోసుబాబు అన్నారు. బుధవారం కామనగరువు గ్రామంలో భారీ వర్షాలకు ముంపు బారిన పడిన వరి పొలాలను సర్పంచ్ నక్కా అరుణకుమారి చంద్రశేఖర్ తో కలసి సందర్శించారు. భారీ వర్షాల కారణంగా అమలాపురం మండలం రెడ్డిపల్లిలో రాశులు పోసిన ధాన్యం సైతం తడిసి పోతుండటంతో సర్పంచ్ కరాటం రత్నప్రసన్న ప్రవీణ్ ఆధ్వర్యంలో రైతులు ఒడ్డుకు చేర్చుకున్నారు. బుధవారం నీట మునిగిన వరి చేలను అధికారులు పరిశీలించారు. తుపాను కారణంగా అరటి తోటలు, కూరపాదులు నీట మునిగి రైతులు తీవ్రంగా నష్టపోయారని అమలాపురం రూరల్ మండలం గున్నేపల్లి అగ్రహారం గ్రామ సర్పంచ్ పెద్దిరెడ్డి రాము అన్నారు. బుధవారం గ్రామంలోని నీట మునిగిన ప్రాంతాలను ఆయన పరిశీలించారు.

పలు గ్రామాల్లో ..

ఆత్రేయపురం : జెడ్‌పిటిసి సభ్యులు బోనం సాయిబాబా, ఎంపిడిఒ నాతి బుజ్జి, ఆప్కాస్ డైరెక్టర్ కప్పల శ్రీధర్ తదితరులు ర్యాలి, వెలిచేరు, రాజవరం, పేరవరం ,నార్కెడ్మిల్లి తదితర గ్రామాలలో నీట మునిగిన పంటలను పరిశీలించారు. తుఫాను కారణంగా మండలంలోని పంట పొలాలు ధాన్యపు రాశులు పల్లపు ప్రాంతాలు జలమయం అయ్యాయి. 500 ఎకరాలు పైనే వరి పంట నేలకొరిగింది వర్షపు నీరు ముందుకు వెళ్లే దారి లేక పంట పొలాలు చెరువులను తలపిస్తున్నాయి.

మామిడికుదురు మండలంలో..

మామిడికుదురు : పాశర్లపూడిలో ముంపునకు గురైన వరి చేలను బుధవారం పి.గన్నవరం నియోజకవర్గ టిడిపి టు మెన్ కమిటీ నామన రాంబాబు, అమలాపురం పార్లమెంట్ రైతు అధ్యక్షులు మట్ట ప్రభాకర్, మామిడికుదురు మండల అధ్యక్షులు మొల్లేటి శ్రీనివాస్, బోనం బాబు, పెదపట్నంలంక సర్పంచ్ సుందరంనీడి రాజేష్, కొమ్ముల నందిబాబులు పరిశీలించారు. పూర్తిగా నీట మునిగిన పంటకు ఎకరాకు 30వేలు నట్ట పరిహారం ఇచ్చి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తుపాను కారణంగా నష్టపోయిన రైతులకు ప్రభుత్వం పరిహారం అందించి ఆదుకోవాలని బిజెపి మండల కమిటీ డిమాండ్ చేసింది. నీటమునిగిన పంటలను వారు పరిశీలించారు. కార్యక్రమంలో బిజెపి మండల శాఖ అధ్యక్షుడు మెండా ఆదినారాయణ, రాష్ట్ర కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు కంకిపాటి సుబ్బారావు, జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి వేగి వెంకటేశ్వరరావు. తదితరులు పాల్గొన్నారు.

సహాయక చర్యలపై కలెక్టర్లతో సమీక్ష

ప్రజాశక్తి-అమలాపురం

తుపాను ప్రభావంతో పంటలు దెబ్బతిన్న రైతులు, ముంపు బాధితులు పట్ల మానవతా దక్పథం సానుభూతితో సహాయక చర్యలు చేపట్టాలని సిఎం జగన్ తుఫాన్ ప్రభావిత జిల్లాల కలెక్టర్లకు సూచించారు. బుధవారం తాడేపల్లి క్యాంప్ కార్యాలయం నుంచి సిఎం జగన్ మిచౌంగ్ తుఫాన్ ప్రభావిత జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. తుపాను అనంతరం చేపట్టాల్సిన సహాయక చర్యలైన నిత్యావసరాల కిట్టు పంపిణీ, సహాయ పునరావాస కేంద్రాల నుంచి ముంపు బాధితులు ఇంటికి వెళ్లే సందర్భంలో ఇవ్వాల్సిన పరిహారాలు అందజేత, ముంపు నీరు తగ్గిన పిదప పంట నష్టం అంచనాలు గణన, రోడ్లపై పడిన చెట్లు స్తంభాలను తొలగించి రోడ్డు మార్గాలు పునరుద్ధరణ, విద్యుత్ సరఫరా పునరుద్ధరణ, నీట మునిగిన వరి పంట పనల మీద ఉన్న ధాన్యం మొలకలు రాకుండా ఉప్పు ద్రావణం స్ప్రేయింగ్ తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లతో సమీక్ష చేశారు.



అమలాపురంలో ముంపు ప్రాంతాలు పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్మన్, కమిషనర్



అంబాజీపేట మండలం గంగలకుర్రు కాలనీలో నీరు మళ్లించే చర్యలు



తడిసిన ధాన్యాన్ని పరిశీలిస్తున్న అమలాపురం రూరల్ మండలం కామనగరువు సర్పంచ్



రామచంద్రపురం మండలం వెంకటాయపాలెంలో పొలాలను పరిశీలిస్తున్న సర్పంచ్

అంబేద్కర్‌కు ఘన నివాళి

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్.అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా బుధ వారం జిల్లాలో ఆయన విగ్రహాలకు, చిత్రపటాలకు ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజాసంఘాల నేతలు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ప్రజాశక్తి-యంత్రాంగం

అమలాపురం డాక్టర్ బిఆర్.అంబేద్కర్ చూపిన మార్గంలో నడవడమే ఆయనకు మనం ఇచ్చే ఘన నివాళి అని పిడిఎఫ్ ఎంఎల్‌సి ఇళ్ల వెంకటేశ్వరరావు అన్నారు. స్థానిక ఎంప్లాయిస్ హోమ్ నందు యుటిఎఫ్ ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఎంఎల్‌సి ఐవి, యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎంటివి సుబ్బారావు, అధ్యక్షులు పెంకె వెంకటేశ్వరరావు, వ్యవసాయకార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కారెం వెంకటేశ్వరరావు, యుటిఎఫ్ జిల్లా కార్యదర్శులు జివి.రమణ, దుర్గాప్రసాద్, పెన్నాడ శ్రీనివాస్, బిఎన్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు. స్థానిక గడియార స్తంభం సెంటర్లో భారత రిపబ్లిక్ పార్టీ, దళిత ఐక్యవేదిక, పిడిఎస్ యు విద్యార్థి సంఘం దళిత సంఘాల ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి నిర్వహించారు. స్థానిక కలెక్టరేట్ నందు రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి, తుపాను సహాయక చర్యల ప్రత్యేక అధికారి జి.జయలక్ష్మి, జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా, జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.నుపూర్ అజయ్ తదితరులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. **ఆలమూరు** ఎస్ఐ ఎల్.శ్రీను నాయక్ రాజ్యాంగనిర్మాత అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. **ఉప్పలగుప్తం** అంబేద్కర్ విగ్రహానికి జెడ్‌పిటిసి సభ్యుడు గెడ్డం సంపదరావు, డాక్టర్ వైఎస్ఆర్ హార్టికల్చర్ యూనివర్సిటీ బోర్డు సభ్యుడు జిన్నూరి వెంకటేశ్వరరావు తదితరులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. **ముమ్మిడివరం** నగర పంచాయతీ కార్యాలయం నందు అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమం కమిషనర్ జి.లోవ రాజు అధ్యక్షతన జరిగినది. నగర పంచాయతీ చైర్మన్ కమిడీ ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. **అంబాజీపేట** మండల విద్యా వనరుల కేంద్రం వద్ద అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఎంఇఒ-1 కాండ్రేగుల వెంకటేశ్వరరావు తదితరులు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. **రామచంద్రపురం** ద్రాక్షారామ-యానాం సెంటర్లో అంబేద్కర్ వర్ధంతిని జై భీమ్ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. **అయినవిల్లి** ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్ కులాల సంక్షేమ సంఘం అయినవిల్లి మండల శాఖ ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి ముక్తేశ్వరం సెంటర్లో జరిగింది. **మామిడికుదురు** మామిడికుదురు సెంటర్లో అంబేద్కర్ విగ్రహానికి పి. గన్నవరం నియోజకవర్గ టిడిపి టు మెన్ కమిటీ నామన రాంబాబు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. **మండపేట** మండలంలోని జడ్.మేడపాడు గ్రామంలో అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి సర్పంచ్ కంచర్ల చంద్రశేఖర్ పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ వడ్డీ రాజు, దళిత నాయకులు పాల్గొన్నారు. పట్టణంలో వాణీమహల్ జంక్షన్ వద్ద అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాల ఏర్పాటు చేయడం అభినందనీయమని మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు రెడ్డి రాజబాబు, వైసిపి రాష్ట్ర కార్యదర్శి కర్రి పాపారాయుడు అన్నారు. విగ్రహాల ఏర్పాటుకు భూమిపూజ చేశారు.



జెడ్.మేడపాడులో అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న సర్పంచ్



అమలాపురంలో అంబేద్కర్ చిత్రపటం వద్ద ఎంఎల్‌సి ఐవి తదితరుల నివాళి



కుండలేశ్వరం వద్ద దిగబడిన ఏటిగట్టు రోడ్డు

కుంగిన ఏటిగట్టు రోడ్డు

ప్రజాశక్తి-కాట్రేనికోన

కుండలేశ్వరం వద్ద ఏటిగట్టు రోడ్డు కుంగిపోయింది. పల్లంకుర్రు నుంచి చింతపల్లి లంక వరకూ సుమారు పది కిలోమీటర్ల వరకూ రూ.పదికోట్లతో ఇటీవల నిర్మించిన ఏటిగట్టు రోడ్డు పనులు ఇంకా పూర్తికాలేదు. ఒక పక్క పనులు జరుగుతుండగా మరోపక్క ఏటిగట్టు రోడ్డు దిగబడిపోవడంతో స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గుత్తేదారు నాణ్యతా ప్రమాణాలు పాటించకపోవడంతో ఈ పరిస్థితి ఏర్పడిందని స్థానికులు అంటున్నారు. దీనితో పల్లంకుర్రు నుంచి మురమళ్ల వెళ్లే వాహనదారులకు ఇబ్బందికరమైన పరిస్థితి నెలకొంది. దిగబడిన రోడ్డును వెంటనే సరిచేయాలని, గుత్తేదారుపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.



ఉప్పలగుప్తంలో అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం



ముమ్మిడివరంలో అంబేద్కర్ విగ్రహం వద్ద నినాదాలు చేస్తున్న దృశ్యం



మండపేటలో అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రంఅందిస్తున్న కృష్ణవేణి

కార్టూ'నిజం'



చదువుకుందాం.. ఆడుకుందాం

అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలని వినతి

అంగన్‌వాడీల డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాలని కోరుతూ అంగన్‌వాడీ కార్యకర్తలు బుధవారం రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్.అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా బుధ వారం జిల్లాలో అంబేద్కర్ విగ్రహాలకు వినతిపత్రాలు అందజేశారు.

ప్రజాశక్తి-యంత్రాంగం

మండపేట అంగన్‌వాడీల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.కృష్ణవేణి అన్నారు. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా స్థానిక న్యూ కాలనీలోనే అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసినివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సమస్యలతో కూడిన వినతి పత్రాన్నివిగ్రహానికి అందజేశారు. కార్యక్రమంలో మండపేట ప్రాజెక్ట్ అధ్యక్షురాలు రాణి, సెక్టార్ లీడర్లు దుర్గ, దేవాంకి, వజ్రం, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. **ముమ్మిడివరం** అంగన్ వాడీలసమస్యల పరిష్కారానికి తక్షణమే చర్యలు తీసుకోవాలని సిఐటియు జిల్లా కార్యదర్శి జి.దుర్గా ప్రసాద్ డిమాండ్ చేశారు. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగానగర పంచాయతీ పరిధిలోని స్థానిక బోండాయి కోడు తూము సెంటర్‌లో అంగన్ వాడీ యూనియన్ మండల నాయకురాలు జి.అనంత లక్ష్మీ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సిఐటియు మండల ఉపాధ్యక్షుడు నిమ్మకాయల వెంకటేష్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు పాము బాలయ్య తదితరులు పాల్గొన్నారు. **ఉప్పలగుప్తం** అంగన్ వాడీల సమస్యల పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బాలయోగి పార్కు లోగల అంబేద్కర్ విగ్రహానికి సిఐటియు నాయకురాలు పి.బేబీ గంగారత్నం ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. **మామిడికుదురు** సమస్యల పరిష్కారం కోరుతూ అంగనవాడీలు మామిడికుదురు సెంటర్ లో అంబే ద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమం లో ఎన్.అన్నపూర్ణ, జి. సూర్యకాంతం తదితరులు పాల్గొన్నారు. **రామచంద్రపురం** అంబేద్కర్ వర్ధంతిమండలం లో అంగన్‌వాడీ వర్కర్లు, హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. సిఐటియు జిల్లా కార్యదర్శి నూకల బలరాం, అంగన్ వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి మేడిశెట్టి దుర్గాంబ మాట్లా డుతూ అంగన్‌వాడీల సమస్యలను ప్రభుత్వం పట్టించు కోలేదన్నారు. **అమలాపురం** డ్వాక్రా యానిమేటర్లు కనీస వేతనం 26 వేలకు పెంచాలని , తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని అమలాపురం పట్టణ మండల డ్వాక్రా యానిమేటర్లు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నెల 8వ తేదీ నుంచి సమ్మెలోకి వెళ్తున్నామని ఈ సందర్భంగా అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి యానిమేటర్లు సమ్మె నోటీసు అందజేశారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టి మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు దైవకప, కుమారి, పార్వతి తదితరులు పాల్గొన్నారు.



సమస్యపై అధికారులతో చర్చిస్తున్న ఎంఎల్ఎ జగ్గిరెడ్డి

కమ్మిరెడ్డిపాలెంలో డ్రైన్ సమస్య పరిష్కారం

ప్రజాశక్తి-కొత్తపేట

కొత్తపేట గ్రామం కమ్మిరెడ్డిపాలెం తాళ్ళమ్మ అమ్మవారి ఆలయం సమీపంలో నెలకొన్న డ్రైన్ సమస్యతో స్థానికులు ఇబ్బందులకు గురవుతున్నారు అవుతున్నారు ఈ సమస్యపై స్థానికులు బుధవారం ఎంఎల్ఎ చిర్ల జగ్గిరెడ్డికి విన్నవించారు. ఆయన స్పందించి శాశ్వత పరిష్కారం చేసే విధంగా రూ.11లక్షలతో డ్రైన్ నిర్మాణం చేస్తామని హామీ ఇచ్చారు. స్థానిక పరిస్థితులను తెలుసుకునేందుకు ఆర్‌డిఒ ఎం.ముక్కంటి స్థానిక అధికారులు, వైసిపి నేతలతో పర్యటించి ప్రస్తుతం మురుగు దిగేందుకు చర్యలు చేపట్టారు. కార్యక్రమంలో ఆముడా చైర్మన్ జి.డేవిడ్ రాజ్, ఎంపిపి మార్గం గంగాధర్ రావు తదితరులు పాల్గొన్నారు.

లోక్‌అదాలత్‌లను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి-ముమ్మిడివరం

కక్షిదారులు కేసుల సత్వర పరిష్కారానికి లోక్ అదాలత్‌లను సద్వినియోగం చేసుకోవాలని ముమ్మిడివరం మండల లీగల్ సర్వీసెస్ కమిటీ ఛైర్మన్ మహమ్మద్ రహంతుల్లా బుధవారం ఒక ప్రకటనలో కోరారు. డిసెంబర్ 9న జరిగే జాతీయ లోక్ అదాలత్‌లో రాజీపడదగు కేసులైన సివిల్, క్రిమినల్, ఎంసి, డివిసి, ఎన్ఐ యాక్ట్, ల్యాండ్ కేసులు(సివిల్) బిఎస్ఎన్ఎల్ కి సంబంధించిన కేసులు రాజీ చేసుకోవచ్చునన్నారు. వీటిపై అడ్వకేట్స్, పోలీసులు కక్షిదారులకు అవగాహన కల్పించాలని మేజిస్ట్రేట్ సూచించారు.

ఓటు హక్కును వినియోగించుకోవాలి

ప్రజాశక్తి - కాకినాడ

18 ఏళ్ల నిండిన ప్రతి ఒక్కరూ ఓటర్‌గా నమోదు కావడంతోపాటు రానున్న ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకోవాలని, అందుకు అనుగుణంగానే ఓటర్ల జాబితా సవరణ చేపట్టడం జరుగుతుందని జిల్లా ఓటర్ల జాబితా ప్రత్యేక అధికారి, రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్య శాఖ ప్రధాన కార్యదర్శి ఎన్.యువరాజ్ అన్నారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ కృతికా శుక్లా అధ్యక్షతన సంక్షిప్త సవరణ జాబితా-2024పై ఇఆర్‌ఒలతో ప్రత్యేక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటర్ల జాబితాలో చేర్పులు మార్పుల సవరణకు సంబంధించి ఎలాంటి చిన్న పొరపాట్లకు తావివ్వకుండా పక్క రికార్డులు నిర్వహించాలన్నారు. ఓటర్ల జాబితాలో చేర్పులు, మార్పులకు సంబంధించి ఆయా గ్రామ పంచాయతీలు, వార్డు సచివాలయల్లో నోటీసులను ఉంచాలని సూచించారు. క్షేత్ర స్థాయిలో బిఎల్‌ఒలు, జిల్లా స్థాయి అధికారులు సమన్వయంతో పనిచేసి జిల్లాలో పారదర్శకమైన ఓటర్ల జాబితాను రూపకల్పనకు కృషి చేయాలన్నారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ కతికా శుక్లా జిల్లాలో ఎస్ఎస్ఆర్-2024 రూపకల్పనపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. జిల్లాలో ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి 1,637 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయన్నారు. 15,82,112 మంది ఓటర్లు ఉన్నారని, అందులో 7,80,027 మంది పురుషులు 8,01,898 మంది స్త్రీలు, 187 మంది ఇతరులు ఉన్నారని తెలిపారు. ఫాం 6, 7, 8 లకు సంబంధించిన క్లైములు 3,30,383 వచ్చాయని, అందులో 2,99,958 పరిష్కరించడం జరిగిందన్నారు. మిగిలిన 30425 దరఖాస్తులను గడువులోపు పరిష్కరించడం జరుగుతుందని వివరించారు. ఈనెల 26 నాటికి పూర్తిస్థాయిలో దరఖాస్తులను పరిష్కరించి, 2024 జనవరి 5న ఓటర్ల తుది జాబితాను ప్రచురించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ ప్రతినిధులతో ఆయన ప్రత్యేక సమావేశంలో పాల్గొన్నారు. ఈ సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, ఎంఎల్‌సి కర్రి పద్మశ్రీ, డిఆర్‌ఒ కె.శ్రీధర్ రెడ్డి, ఇఆర్‌ఒలు, ఆయా రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు. అనంతరం జిల్లా ఓటర్ల జాబితా పరిశీలకులు ఎన్.యువరాజ్ నగరంలోని గాంధీనగర్ మున్సిపల్ పాఠశాలలో ఉన్న 55వ పోలింగ్ కేంద్రాన్ని సందర్శించారు.



సమావేశంలో మాట్లాడుతున్న ప్రత్యేక అధికారి యువరాజ్, చిత్రంలో కలెక్టర్, జెసి

నేరాలు ఘోరాలు

రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

ప్రజాశక్తి - సామర్లకోట రూరల్

సామర్లకోట స్టేషన్ సెంటర్‌లో మోటార్ సైకిల్‌పై వెళుతున్న తండ్రి, కూతుర్లను బుధవారం వెనుక నుంచి లారీ అతివేగంగా వచ్చి ఢీకొంది. ఈ ప్రమాదంలో మండలంలోని పనసపాడు గ్రామానికి చెందిన నర్సు దొమ్మేటి సత్యవతి(35) తండ్రి కళ్ళముందే దుర్మరణం చెందింది. స్థానిక పోలీసుల వివరాల ప్రకారం.. సామర్లకోట ప్రభుత్వ ఆసుపత్రిలో నర్సుగా పనిచేస్తున్న సత్యవతిని విధులకు హాజరయ్యేందుకు తండ్రి మోటార్ సైకిల్‌పై తీసుకు వెళుతుండగా స్థానిక స్టేషన్ సెంటర్లో వెనకనే వస్తున్న లారీ మోటారు సైకిల్ ను ఢీకొట్టింది. ప్రమాదంలో రోడ్డుపై పడిపోయిన సత్యవతి అపస్మారక స్థితికి చేరుకోగా ఆమెను చికిత్స నిమిత్తం అచ్చంపేట గ్రామంలోని మెడికోవర్ ఆసుపత్రికి తరలించగా ఆమె మృతి చెందింది. ఈ ప్రమాదంపై సామర్లకోట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



స్వాధీనంచేసుకున్న బంగారం నగలతో డిఎస్‌పి తదితరుల

అంతర్ జిల్లా దొంగల ముఠా అరెస్టు

ప్రజాశక్తి-మండపేట

దొంగతనాలకు పాల్పడుతున్న ముగ్గురు అంతర్ జిల్లాల దొంగల ముఠాను అదుపులోకి తీసుకొని వారివద్ద నుంచి రూ.8 లక్షల విలువైన 85 గ్రాముల బంగారం, 3కేజీల వెండి, ఒక మోటార్ సైకిల్ స్వాధీనం చేసుకున్నట్లు రామచంద్రపురం డిఎస్‌పి టిఎస్ఆర్‌కె ప్రసాద్ తెలిపారు. బుధవారం రూరల్ పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. ఇటీవల కాలంలో మండలంలోని అర్తమూరు, వేములపల్లి, ఏడిద, తాపేశ్వరం, మండల కేంద్రమైన రాయవరం, రామచంద్రాపురం మండలం లోని సత్యవాడ గ్రామాల్లో జరిగిన వరుస దొంగతనాలు జరిగాయన్నారు. ఈ నేపథ్యంలో రూరల్ సిఐ కె.శ్రీధర్ కుమార్ పర్యవేక్షణలో రూరల్ ఎస్ఐ బళ్లా శివకష్ణ, క్రైం సిబ్బంది ఏసు కుమార్, నారాయణలు బందాలుగా ఏర్పడి నిందితుల కోసం కోసం గాలింపు చర్యలు చేపట్టారన్నారు. బుధవారం ఉదయం నెంబరు ప్లేటు లేని వాహనంపై జడ్.మేడపాడు వంతెనపై అనుమానాస్పదంగా ఉన్న పిల్లి సురేష్, ఉండి శివసుబ్రహ్మణ్యం, బొగడా శ్రీనునాగేశ్వరరావులను అదుపులోకి తీసుకుని విచారించారన్నారు. కోనసీమ, గుంటూరు జిల్లాల్లో నేరం చేసినట్లు నిందితులు ఒప్పుకున్నారన్నారు. వీరివద్ద నుంచి చోరీకి పాల్పడిన వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. దర్యాప్తుకు సహకరించిన సిబ్బందిని డిఎస్‌పి అభినందించారు.

రత్నగిరిపై యాత్రికులకు గాయాలు

ప్రజాశక్తి - అన్నవరం

వీర వెంకట సత్యనారాయణ దేవస్థానం రత్నగిరి కొండపై షెడ్డు విరిగి పడటంతో ఇద్దరు యాత్రికులు గాయపడ్డారు. వార్షిక కళ్యాణ వేదిక ఉన్న షెడ్డు విరిగిపోయింది. దీంతో ఆ షెడ్డులో విశ్రాంతి తీసుకుంటున్న సత్తెనపల్లి, గొల్లపల్లి ప్రాంతాలకు చెందిన ఆదిలక్ష్మి, గురమ్మ గాయపడ్డారు వీరికి స్థానికంగా ప్రాథమిక వైద్యాన్ని అందించి కాకినాడ జిల్లా ఆసుపత్రికి తరలించారు.



కలెక్టర్ కు తడిసిన ధాన్యాన్ని చూపిస్తున్న జ్యోతుల నెహ్రూ

రైతులను తక్షణమే ఆదుకోవాలి: నెహ్రూ

ప్రజాశక్తి - కాకినాడ

కళ్లాల్లో ఆరబోసిన ధాన్యం తడిసిపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారని, తక్షణమే రైతులకు నష్ట పరిహారం చెల్లించాలని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ కోరారు. తడిసిన ధాన్యాన్ని నమూనాగా తీసుకుని ఆయన బుధవారం జిల్లా కలెక్టర్ కృతికా శుక్లాకి కలిసి రైతుల ఇబ్బందులను వివరించారు. ప్రస్తుత పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని ఆన్‌లైన్ పద్ధతిలో కాకుండా ఉన్న ధాన్యాన్ని ఎటువంటి నిబంధనలు లేకుండా ధాన్యంను కొనుగోలు చేయాలని సూచించారు. దీనిపై కలెక్టర్ సంబంధిత శాఖ అధికారులకు తగురీతిలో ఆదేశాలు జారీ చేశారు. ధాన్యంను ఆఫ్‌లైన్‌లో కొనుగోలు చేయాలని ఆదేశించడంపై జ్యోతుల నెహ్రూ ధన్యావాదాలు తెలిపారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో జగ్గంపేట మండల టిడిపి అధ్యక్షులు మారిశెట్టి భద్రం, జిల్లా వికలాంగుల అధ్యక్షులు మండపాక అప్పన్న దొర తదితరులు ఉన్నారు.



కిట్లు పంపిణీ చేస్తున్న వైస్ చైర్మన్ సాయి ప్రసాద్

క్రీడా సామగ్రి కిట్ల పంపిణీ

ప్రజాశక్తి - పెద్దాపురం

'ఆడుదాం ఆంధ్ర' కార్యక్రమానికి సంబంధించి వాలీబాల్, క్రికెట్, షటిల్ బ్యాడ్మింటన్ తదితర క్రీడలకు సంబంధించిన క్రీడా సామాగ్రి కిట్లను మున్సిపల్ వైస్ చైర్మన్ నెక్కంటి సాయి ప్రసాద్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో బుధవారం జరిగిన కార్యక్రమంలో పట్టణ పరిధిలోని 14 సచివాలయాలకు సంబంధించి ఈ కిట్లును ఆయన పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు కట్టా రాజబాబు, కొట్టి కిషోర్ పవన్, ఆరేళ్ల వీర రాఘవ, విడదాసరి నాగేంద్ర, కోఆప్షన్ సభ్యులు వాసంశెట్టి గంగ, షేక్ రఫీ పాల్గొన్నారు.

రైతులపై టిడిపి మొసలి కన్నీరు

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

లేని పోని విమర్శలు చేస్తూ బురద చల్లడమే లక్ష్యంగా పెట్టుకున్న టిడిపి నాయకులు రైతులపై మొసలి కన్నీరు కారుస్తున్నారని, రైతులను ప్రభుత్వం పూర్తిగా ఆదుకొంటుందని పెదబ్రహ్మదేవం గ్రామ ఎంపిటిసి మలకల సూర్యారావు (సూరిబాబు), గ్రామ సర్పంచ్ నీలపాల సత్యనారాయణ తదిత రులు విమర్శించారు. బుధవారం సాయంత్రం సామర్లకోట మండలం పెదబ్రహ్మదేవం గ్రామం అన్నపూర్ణ ఎత్తిపోతల పథకం వద్ద రైతులతో సమాశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిఎం జగన్ ఎప్పటికప్పుడు తుపాన్‌పై సమీక్షలు చేస్తూ, జిల్లా కలెక్టర్లకు అధికారులకు ఆదేశాలు మిచౌంగ్ తుఫాన్ వర్షాలపై అప్రమత్తం చేస్తున్నారని, ప్రతీ ధాన్యం గింజా ప్రభుత్వం కొంటుందని రైతులు అధైర్య పడవద్దన్నారు. ఇది జగన్ ప్రభుత్వం రైతులు అధైర్య పడవద్దన్నారు. టి డి పి నాయకులు మొసలి కన్నీరు ఒలకపోస్తూ హడావిడి చేస్తూ తమ ఉనికిని చాటుకోవడానికి ప్రయత్నిసు_న్నారని, రైతుల మనోధైర్యాన్ని కుంగదేస్తున్నారని మలకల సూరిబాబు అన్నారు. ఈ ప్రభుత్వం రైతు పక్ష పాత ప్రభుత్వం రైతు సంక్షేమం కోసం ఏమి చేయాలో అన్నీ చర్యలు చేస్తుంది అని సూరి బాబు చెప్పారు. గ్రామం లో పంట పొలాలను పరిశీలించారు. ఈ కార్యక్ర మంలో గ్రామ సర్పంచ్ నీలపాల సత్యనారాయణ, సొసైటి అధ్యక్షులు మలకల పేపకాయల సత్తిబాబు, పంచాయతీ సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా హోంగార్డు ఆవిర్భావ దినోత్సవం

ప్రజాశక్తి - కాకినాడ

స్థానిక భానుగుడి పోలీస్ కన్వెన్షన్‌లో హోంగార్డు 61వ ఆవిర్భావ దినోత్సవం బుధవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్‌పి ఎస్.సతీష్‌కుమార్ పాల్గొని హోంగార్డులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1963 డిసెంబరు 6న రాష్ట్రంలో హోంగార్డ్ ఆర్గనైజేషన్ ప్రారంభం అయ్యిందని, పోలీసు శాఖకు అనుబంధంగా ప్రజలకు విశేష సేవలు అందిస్తోందని తెలిపారు. జిల్లాలో హోంగార్డ్స్‌లు పోలీసు స్టేషన్లు, సర్కిల్స్, ట్రాఫిక్ రెగ్యులేషన్, డ్రైవర్స్, కంప్యూటర్ ఆపరేటర్, శాంతి భద్రతల పరిరక్షణలో, నేరాలను అరికట్టడంలో పోలీసులకు వెన్నుదన్నుగా నిలవడం ప్రశంసనీయమని అన్నారు. సమాజ సేవలో తమ సేవలను ఉచితంగా అందిస్తూ కాలక్రమేణా వారికి గౌరవవేతనం ఇవ్వటం జరిగిందని, ప్రస్తుతం హోంగార్డ్స్ గౌరవ వేతనం రోజుకు రూ. 710లుగా ఉందన్నారు. విజిలెన్స్, స్త్రీ శిశు సంక్షేమ శాఖ, ట్రాన్స్‌పోర్ట్, ఫైర్ సర్వీసెస్, ఒఎన్‌జిసి, పవర్ ప్లాంట్, సబ్ జైల్, దేవస్థానాలు, మొదలగు శాఖలకు డిప్యుటేషన్‌పై హోంగార్డ్స్ సేవలు అందిస్తూ పోలీస్ డిపార్టుమెంటు గౌరవాన్ని, ప్రతిష్టను అన్నివర్గాల ప్రజలకు అందిస్తున్నారని అన్నారు. హోంగార్డ్స్ ఎవరైనా మృతి చెందినా, పదవి విరమణ చేసినా వారి కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకునేందుకు జిల్లాలో విధులు నిర్వహిస్తున్న హోంగార్డ్స్ ఒక రోజు వేతనాన్ని స్వచ్ఛందంగా ఇవ్వడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్‌పిలు పి.శీనివాస్, బి.సత్యనారాయణ, డిఎస్‌పిలు వెంకట అప్పారావు, పి మురళీ కృష్ణారెడ్డి, జయరాం ప్రసాద్, ఎస్ రాంబాబు, బోను అప్పారావు, జిల్లా పోలీసు కార్యాలయ పరిపాలన అధికారి శివరామరాజు, తదితరులు పాల్గొన్నారు.

ముంపులో జగనన్న కాలనీ

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

మిచౌంగ్ తుఫాను కారణంగా గత మూడు రోజులుగా కురిసిన భారీ వర్షాలకు సామర్లకోట జగనన్న కాలనీ పూర్తిగా మునిగి పోయింది. ఇ క్కడ నివసిస్తున్న ప్రజలు ఇంటినుంచి కనీసం కాలు భయట పెట్టలేని పరిస్థితి నెలకొంది. దీనికి కారణం కాలనీలో డ్రెయినేజీ వంటి మౌలిక సదుపాయాలు కల్పించక పోవడమే నని ప్రజలు ఆరోపిస్తున్నారు. జగనన్న కాలనీలో సుమారు 1000 గహాల్లో ప్రజలు నివసిస్తున్నారు. సిఎం జగన్ చేతులమీదుగా ఆర్భాటంగా ప్రారంభోత్సవాన్ని పూర్తి చేశారు. తాగునీరు, విద్యుత్, గ్రావెల్ రోడ్లు వంటి మౌలిక సదుపాయాలున్నా డ్రెయిన్లు ఏర్పాటు లేకపోవడంతో ఈ వర్షాలకు కాలనీలో చేరిన నీరు బయటకు పోయే అవకాశం లేక కాలనీ అంతా జల దిగ్బంధంలో చిక్కుకుని ఉండిపోయింది. దానితో జన జీవన స్తంభించింది. వంట సరుకులు సైతం బయటకు వెళ్లి తెచ్చుకునే అవకాశం లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. కాలనీలో నిత్యావసర సరుకులు లభించే విధంగా ఇంకా సరైన దుకాణాలు లేకపోవడంతో గత మూడు రోజులుగా వర్షానికి బయటకు వెళ్లలేని పరిస్థితులు ఎదురయ్యాయి.

మత్స్యకారులకు నిత్యావసరాలను అందించాలి



మత్స్యకారులతో మాట్లాడుతున్న సిపిఎం నాయకులు

ప్రజాశక్తి - కాకినాడ

తూపాన్ వల్ల వారం రోజులుగా ఉపాధి కోల్పోయిన మత్స్యకారులకు నిత్యావసర సరుకులను సరఫరా చేసి ఆదుకోవాలని సిపిఎం జిల్లా కన్వీనర్ ఎం.రాజశేఖర్ కోరారు. గురువారం స్థానిక దుమ్ములపేటను ఆనుకుని ఉన్న కాలువలో నిలిపివేసిన బోట్ల యజమానులు, కార్మికులను ఆయన కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాకినాడలో సుమారు 1500 బోట్లపై 10 వేల మంది మత్స్యకారులు ఆధారపడి జీవనం సాగిస్తున్నారని అన్నారు. గత వారం రోజులుగా వీరంతా ఉపాధి లేక కుటుంబ పోషణ గడవక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. కేవలం వేట నిషేధం సమయంలో మాత్రమే మత్స్యకారులకు పరిహారం ఇచ్చి ప్రభుత్వాలు చేతులు దులుపుకుంటుందని, మిగిలిన సమయాల్లో వారిని ఏమాత్రం పట్టించుకోవడం లేదన్నారు. తూఫాన్ ప్రభావంతో మరో రెండు రోజుల వరకూ వేటకు వెళ్లడానికి అవకాశం లేదని, ఈలోపు తాము ఎలా బతకాలని కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని మత్స్య కార్మిక సంఘం నాయకులు తెలిపారు. వేటకు వెళ్లే బోట్, రేషన్ కార్డు ఆధారంగా ప్రతి కుటుంబానికి బియ్యం, నూనె, పప్పు అందించాలని డిమాండ్ చేశారు. మత్స్య కార్మిక సంఘం నాయకులు యు.సత్యనారాయణ, సిహెచ్.రమణి, రాజు, శ్రీను, తాతారావు డిమాండ్ చేశారు.

ఓటర్ల జాబితా సవరణపై సమావేశం

ప్రజాశక్తి-అమలాపురం

స్థానిక కలెక్టరేట్లోని గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఓటరు జాబితా సవరణ తదితర అంశాలపై జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్.సత్తిబాబు బుధవారం సమావేశం నిర్వ హించారు. గత వారంలో చేపట్టిన ఓటర్ జాబితా సవరణ సంబంధించిన ప్రక్రియను ప్రతినిధులకు విశదీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాలో ప్రత్యేక ఓటర్ల జాబితా సంక్షిప్త సవరణకు సంబంధించి ఓటరు జాబితా పరిశీలకులు (పరిశ్రమల శాఖ కమిషనర్) యువరాజు జిల్లాకు రానున్నారని అన్నారు. ఈ నెల ఏడో తేదీ గురువారం సాయంత్రం ఓటర్ జాబితా పరిశీలకులు జిల్లాకు రానున్న నేపథ్యంలో రాజకీయ పార్టీల ప్రతినిధులు సంప్రదించవచ్చునని ఆయన సూచించారు. ఈ నెల రెండు మూడు తేదీలలో పోలింగ్ కేంద్రాల్లో నిర్వహించిన ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమంలో ఓటరు నమోదు, సవరణల కొరకు జిల్లా వ్యాప్తంగా ఉన్న 1644 పోలింగ్ కేంద్రాల్లో ఫారం-6, ఫారం-7, ఫారం-8 దరఖాస్తులు 12,221 వచ్చా యని తెలిపారు. డిసెంబర్ 9 వరకు మూడు రకాల దరఖాస్తులను స్వీక రించడం జరుగుతుందని తదుపరి ఈ యొక్క దరఖాస్తులను డిసెంబర్ 24 లోపల పరిష్కరించ డం జరుగుతుందన్నారు. ఈనెల ఏడో తేదీ నుంచి ఇవిఎంలపై గ్రామ గ్రామాన ఓటర్లకు అవగాహన పెంపొందించే కార్యక్రమాలు ప్రారంభమవుతాయని ఆయన తెలిపారు ఒక్కొక్క అసెంబ్లీ నియోజకవర్గానికి శిక్షణ కొరకు 12 చొప్పున ఇవిఎంలు కేటాయించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా ఆయన రాజకీయ పార్టీ ప్రతినిధుల సందేహాలను నివత్తి చేశారు ఈ కార్యక్రమంలో ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ తరపున వడ్డీ నాగేశ్వరరావు బిజెపి తరపున డి.రాజేష్, వైసిపి తరపున సంసాని వెంకట భాస్కర్ రాజు, తదితరులు పాల్గొన్నారు.



రాజకీయ పార్టీల ప్రతినిధులతో మాట్లాడుతున్న డిఆర్‌ఒ సత్తిబాబు

అన్నదాన భవన నిర్మాణానికి విరాళం

ప్రజాశక్తి-ఆత్రేయపురం

మండలంలోని కోనసీమ తిరుమలగా పేరుగాంచిన వాడపల్లి వెంకటేశ్వర స్వామి ఆలయ శ్రీనివాస ప్రాంగణంలో నిర్మిస్తున్న వకుల మాత అన్నదాన భవన నిర్మాణానికి బుధవారం దాత విరాళం అందజేశారు. విజయవాడ పట్టణం రాజంపేటకు చెందిన దొడ్డపనేని రాజనాయుడు రూ.50 వేల విరాళాన్ని అన్నదాన భవన నిర్మాణం నిమిత్తం ఆలయ ఛైర్మన్ రుద్రరాజు రమేష్ రాజు, ఇఒ సత్య నారాయణ రాజు లకు అంద జేశారు. ఈ సంద ర్భంగా దాతకు స్వామివారి దర్శనం అనంతరం తీర్థ ప్రసాదాలతో పాటు స్వామి వారి చిత్ర పటాన్ని అందజేసి కృత జ్ఞతలు తెలియ జేశారు.

ఆడుదాం ఆంధ్రాపై అవగాహన సదస్సు

ప్రజాశక్తి-ఆలమూరు

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన 'ఆడుదాం ఆంధ్ర' కార్యక్రమంపై మండల పరిషత్ కార్యాలయంలో డోక్రా విఎఎలకు, ఉపాధి ఫీల్డ్ అసిస్టెంట్లకు ఎంపిడిఒ కె.జాన్ లింకన్, ఉపాధి ఎపిడి సత్యనారాయణ, ఎంఇఒ సాలెం రాజు ఆధ్వర్యంలో బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కబడ్డి, క్రికెట్, వాలీబాల్, కోకో, బ్యాడ్మింటన్ వంటి క్రీడలపై ఆసక్తి గల వారిని యువతను ఎంపిక చేసి టీములుగా ఏర్పాటు చేయాలన్నారు. ఇందుకు స్థానిక గ్రామాల్లో సభలు ఏర్పాటు చేసి అవగాహన కల్పించాలన్నారు. అలాగే నియోజకవర్గ స్థాయి, జిల్లా స్థాయి, రాష్ట్రస్థాయిలో ప్రథమ, ద్వితీయ, తతీయ స్థానాల విజేతలకు నగదు పురస్కారాలు అందజేస్తారన్నారు. ఆసక్తి కలవారు తప్పక వినియోగించుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ 2 సుబ్బరాజు, ఏపీవో ప్రసాద్, ఏపిఎం ధనరాజు, మండల పరిషత్ ఏవో రామ స్వరూప్, తదితరులు పాల్గొన్నారు.

వివాహ వేడుకలకు హాజరైన ఎంపీ

ప్రజాశక్తి-అమలాపురం

విజయవాడలోని బుధవారం ఎంఎల్‌సి, సిఎం ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ తలశిల రఘురాం కుమార్తె వివాహ వేడుకల్లో సిఎం జగన దంపతులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి హాజరైన అమలాపురం ఎంపీ చింతా అనురాధ సిఎం జగన్ దంపతులను కలిశారు. ఈ కార్యక్రమంలో ఎంపీ అనురాధ తో పాటు వైసిపికి చెందిన మహిళ ప్రజా ప్రతినిధులు కూడా పాల్గొన్నారు.

యానాం వార్తలు

పల్లపు ప్రాంతాలను పరిశీలించిన ఎంఎల్ఎ



అధికారులకు సూచనలు ఇస్తున్న ఎంఎల్ఎ

ప్రజాశక్తి - యానాం

భారీ వర్షాల నేపథ్యంలో పల్లపు ప్రాంతాలు నీట మునగడంతో స్థానిక ఎంఎల్ఎ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్, ఆర్ఎఒ మునిస్వామితో కలిసి బుధవారం పల్లపు ప్రాంతాలను పరిశీలించారు. కురసాంపేట గ్రామంలో ఇండ్లలోకి నీరు చేరడంతో వాటిని పరిశీలించి పరిష్కారం దిశగా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. కల్వర్టులు పూర్తిగా వ్యర్థాలతో నిండిపోవడంతో వర్షపు నీరు చేరి కల్వర్టులు పైనుంచి నీరు పోటెత్తుతుందని గ్రామస్తులు ఎంఎల్ఎకు తెలిపారు. కల్వర్టులను ఆధునీకరణ చేయాలని పిడబ్ల్యుడి అధికారులను ఆదేశించారు. 1996లో రూ.35 వేల రుణంతో నిర్మించుకున్న ఇల్లులు ప్రస్తుతం శిథిలాస్థితికి చేరుకున్నాయని, తక్షణమే సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజా పనుల శాఖ అధికారులు జ్యోతి రాజు, భాస్కర్, సిఐ షణ్ముగం తదితరులు పాల్గొన్నారు.

సర్టిఫికెట్లకు పేర్ల నమోదు చేసుకోవాలి

ప్రజాశక్తి - యానాం

ఈనెల 14, 15 తేదీల్లో వికలాంగులకు ధృవీకరణ పత్రాలు అందించేందుకు పుదుచ్చేరి నుంచి (ఎముకలు, మానసిక, నరాలు, కళ్ళు, చెవి, ముక్కు,గొంతు) వైద్యులు యానాం విచ్చేయుచున్నారని వైద్య శాఖ అధికారి టి రవిశంకర్ బుధవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. దానికి సంబంధించి పేర్ల నమోదు కార్యక్రమాన్ని ఈ నెల 8, 9, 11 (శుక్ర, శని, సోమవారం) తేదీల్లో ఆయా గ్రామాల్లో ఉన్న ఆరోగ్య ఉప కేంద్రాలలో పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు. పట్టణ ప్రజలు స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి నందు పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. పేర్లు నమోదు కొరకు ఆధార్ కార్డు, రేషన్ కార్డు, పాత ధృవీకరణ పత్రాలు, రెండు ఫోటోలు తీసుకురావాలన్నారు.

అంబేద్కర్‌కు ఘన నివాళి

ప్రజాశక్తి - యానాం

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్ధంతిని సమాచార శాఖ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక పాత బస్టాండ్ అంబేద్కర్ సర్కిల్ వద్ద, గోపాల్ నగర్ విజ్ఞాన్ భవన్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి ఎంఎల్ఎ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్, ప్రాంతీయ పరిపాలనాధికారి మునిస్వామి నివాళులర్పించారు. అనంతరం వివిధ శాఖల అధికారులు నివాళులర్పించారు. అదేవిధంగా దరియాలతిప్ప, ఫరంపేట, కనకాల పేట, బీమ్ నగర్, వికాస్ కాలనీ, అంబేద్కర్ నగర్, రమాబాయి నగర్, ఆదిఆంధ్ర పేట తదితర గ్రామాల్లో ఉన్న ఆయన విగ్రహానికి ఆయా గ్రామాల ప్రజలు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పండు సిద్ధార్థ కుమార్, బలరాం, నక్కల సుబ్బన్న, కనకాల రాజు, కాకి నాగేశ్వరరావు దుగ్గుదుర్తి అనిత, కొమ్ము కుమారి తదితరులు పాల్గొన్నారు.